నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 13 జూలై 2024 పేజీలు 8


# పిల్లలకు చదుతూనే భవిష్యత్తు..

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశం.**

**ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ కాంతి వల్లూరు.**




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; విద్యార్థి దశలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం పటాన్చెరువు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,స్టోర్ రూమ్, భోజనశాలను ఆమె పరిశీలించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బంది కి సూచించారు. వంటగది స్టోర్ రూమ్ భోజనశాల పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 2లో



# మహిళా శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

**మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు పోవాలి**

**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మహిళా శక్తి" పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెర్ప్, నిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై ఏపీఎంలు, సీసీలు, జిల్లా మహిళా సంఘు సభ్యులతో కలసి కలెక్టర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు

# నేడు మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**ఉదయం 9.00 గంటల నుంచి 2.00 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేత : మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్ బాబు**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, తదితర కరెంట్ పనులు చేయనున్న నేపథ్యంలో మెదక్ పట్టణం తో పాటు ఐ డి ఓ సి , ఎస్పీ ఆఫీసు, ఔరంగాబాద్, హౌస్లపల్లి గ్రామం కు శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ పట్టణ ట్రాన్స్‌కో ఏఈ జావేద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం 9.00 గంటల నుంచి 2.00 గంటల వరకు మెదక్ పట్టణంలో కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్ పట్టణ ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ జావేద్ కోరారు.

**తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా జితేందర్**

# కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర డిజిపి (డైరెక్టర్ జెనరల్ ఆఫ్ పోలీస్) గా బుధవారం రోజున నియమింపబడ్డ ఐపీఎస్ జితేందర్ నీ శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అలాగే తెలంగాణ జోన్-2 నూతన ఐజిపి (ఇన్స్పెక్టర్ జెనరల్ ఆఫ్ పోలిస్) గా నియమింపబడ్డ సత్యనారాయణ నీ శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# పిల్లలకు చదుతూనే భవిష్యత్తు..

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి





మొదటిపేజీ తరువాయి...
విద్యార్థులు కష్టపడి చదివి  ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటి నుండే విద్యార్థులు పోటీ పరీక్షలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో రెజ్లింగ్  శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు పాఠశాల విద్యార్థులు ఇప్పటివరకు 11 సార్లు రెజ్లింగ్ స్టేట్ ఛాంపియన్షిప్ రెండుసార్లు నేషనల్ మెడల్స్ పొందినట్లు పాఠశాల రెజ్లింగ్ కోచ్ ప్రియాంక కలెక్టర్కు తెలిపారు. పాఠశాలలో అండర్ 14 నుండి 17 సంవత్సరాలు వయసుగల విద్యార్థులు ఉన్నారని వారికి లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడలు విద్యార్థి మానసి కోలాసానికి దోహదం చేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు  అన్ని రకాలుగా తీర్చిదిద్దడానికి గురుకుల పాఠశాలల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవుజా, తహసిల్దార్ రంగారావు, కళాశాల ఆర్సిఓ భీమయ్య, ప్రిన్సిపల్ యోగేందర్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, , ఎం పీ డి ఓ యాదగిరి, ఎంపీ ఓ హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి






మొదటిపేజీ తరువాయి...
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని,ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల రుణాలను అందజేయడంతో పాటు, ఎస్ హెచ్ జి మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.మహిళలకు ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు.మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024- 25 సంవత్సరానికి11  వేల 618. మంది మహిళా సంఘాల సభ్యులకు 106 కోట్ల  93 లక్షల రూపాయల విలువ గల కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం జరుగుతుందని, మైక్రో ఎంటర్ప్రైజెస్,  పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు.  చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అండగా నిలబడాలని తెలియజేస్తూ మహిళా శక్తి పథకానికి సంబంధించి లబ్ధిదారులను నిర్ణీత సమయంలోగా  గుర్తించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు  మెప్మా పీడీ ఇందిర, అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మత్స్య శాఖ అధికారి నరసింహారావు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణమూర్తి పశుసంవర్ధక శాఖ అధికారి విజయ శేఖర్ రెడ్డి  ,జిల్లా సమైక్య అధ్యక్షురాలు నవనీత జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపీఎంలు ,సీసీలు, వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పీరీల సందడి



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాల్లో మొహరం సందర్భంగా శుక్రవారం గ్రామ గ్రామాన పిరీల ఊరేగింపుతో సందడి వాతావరణం నెలకొంది. శివసత్తులు పీరీలను గ్రామాల్లో వాడవాడల సందడి చేశారు. రేబర్తి గ్రామంలో శుక్రవారం శివసత్తులు పీరీలను ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో వాడవాడల ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామంలో భక్తులు పీరీలను దర్శించడం మొక్కలు చెల్లించుకున్నారు.

## జగద్గురు కాశీ పిఠాధిపతికి మంగళహారతితో ఆహ్వానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ పరిధిలోని జగద్గురు కాశీ పీఠాధిపతి సదాశివపేటలోని పెద్ద మఠం లోకి జగద్గురు కాశీ పీఠాధిపతి నీ వీరశైవ సమాజం అధ్యక్ష కార్యదర్శులు చీల మల్లన్న, పిల్లోడి విశ్వనాథం వేద పండితులచే ఆహ్వానం పలికి జగద్గురు కాశీ పీఠాధిపతికి పాదపూజ మరియు మంగళహారతి ఇచ్చి ఆహ్వానం పలికి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం మహిళలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా శాఖ డైరెక్టర్‌కు అభినందనలు

### టీపిటీఎఫ్ అధ్యక్షుడు నేతి శంకర్

జగదేవపూర్, మేజర్ న్యూస్ : విద్యాశాఖ నూతన డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నరసింహారెడ్డిని టీ పి టీ ఎఫ్ జగదేవపూర్ అధ్యక్షులు నేతి. శంకర్ వారి కార్యాలయం లో బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన గజ్వేల్ ప్రాంత ముద్దు బిడ్డ నేడు విద్యాశాఖ సంచాలకులుగా ఎదగడం ఉపాధ్యాయ లోకానికి చాలా గర్వ కారణం అని,వారి మార్గ నిర్దేశనం లో తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జగదేవపూర్ మండల పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పాఠశాల విద్యార్థులతో చాకిరి ?





జిన్నారం మేజర్ న్యూస్:ఓ పాఠశాలలో విద్యార్థులతో ఆహార పదార్థాలతో చాకిరి చేయిస్తున్న ఉదంతం ఇది.. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ అర్బన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను అక్షయపాత్ర సరఫరా చేస్తోంది.కాగా గురువారం అక్షయపాత్ర ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి రాగా ఆహార పదార్థాలను ఆటో నుండి దింపి విద్యార్థులతో వెట్టి చాకిరి చేసేలా మోయించారు.సరఫరా చేసే వ్యక్తులు, పాఠశాల ఆయా కళ్ళముందే విద్యార్థులు ఆహార పాత్రలను పాఠశాలల్లోకి తీసుకెళ్లారు. ఒకవేళ వేడిగా ఉన్న ఆహార పదార్థాలు విద్యార్థులపై ప్రమాదవశాత్తు పడితే పరిస్థితి ఏంటో ఊహించుకోవచ్చు. చిన్నారులతో పనులు చేయించుకోవడం పై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఆహారం సప్లై చేసే వ్యక్తులపై స్థానికంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గమనించాలని మున్సిపల్ వాసులు కోరుతున్నారు.

# ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

## ప్రధానోపాధ్యాయులు పర్వత వర్ధి




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ పట్టణంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో 6, 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు ఈ నెల 22న ఉదయం 11 గంటలకు అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాద్యాయురాలు పర్వత వర్ధిని తెలిపారు. 6వ తరగతిలో 17, ఏడవ తరగతిలో 4( అర్ఫహన్ -2, ఎస్సీ -2) ఎనిమిది తరగతిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 20 తేదీలోగా పాఠశాలలో దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు చదివిన లేదా చదువుతున్నా తరగతి బోనఫైడ్, పాస్ పోర్ట్ సైజు ఫోటో జత చేసి అందజేయాలన్నారు అర్హత పరీక్ష రాసిన విద్యార్థినులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి, సీట్లు కేటాయిస్తామని ఆమె వెల్లడించారు.

# ఫ్రైడే - డ్రై డే కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాదులు (డెంగ్యూ, మలేరియా) ప్రభలకుండా అవగాహనా కార్యక్రమంలో భాగంగా ఈరోజు శుక్రవారం నాడు మధ్యాహ్నం 1 గంటలకు 26 వ వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంను చేపట్టడం జరిగినది. ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంనకు మునిసిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్ మున్సిపాల్ కమిషనర్ ఉమా, కౌన్సిలర్స్, మరియు, ఏఇ రాజేష్, మేనేజర్ ఓమిందర్ సింగ్ , టీపీస్ రఘు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అశోక్ మునిసిపల్ సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొని దోమలు పుట్టకుండా పూల కుండీలలో నీళ్లు తొలగించుట టైర్లలో నిలిచి ఉన్న నీరును తొలగించుట, కుండలలో ఉన్న నీరును తొలగించడం జరిగింది. ప్రజలందరు ప్రతీ శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో పాల్గొని దోమలకు ఆవాసం అయిన నీటి నిల్వ లేకుండా చేయాలనీ ఈ సందర్భంగా కోరారు మరియు తడి చెత్త పొడి చెత్త సపరేటుగా ఇవ్వాలని రెండు రకాల డబ్బాలను వార్డ్ ప్రజలకు ఇవ్వటం జరిగింది.

# స్థానిక సమస్యల పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలకు అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తోంది

## వినూత్న ఆవిష్కరణ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఆగస్టు 3,2024



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని, నుంచి గృహిణి నుంచి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.గురువారం జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భముగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు.వినూత్న ఆవిష్కరణలు దరఖాస్థు చేసుకోవడానికి చివరి తేదీ 3 ఆగష్టు 2024 అన్నారు. ఆగస్టు 15 న జిల్లా నుండి సెలెక్షన్ అయిన ఇన్నోవేషన్స్ ప్రదర్శింపబడతాయని అన్నారు.ఎంత చిన్న ఐడియా అయినా సరే ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో ఆవిష్కరనకు అవకాశం కల్పిస్తే అద్భుతఫలితాలు రావచ్చని అన్నారు . మండలప్రత్యేకాధికారులు ,ఎంపీడీఓ ,పంచాయతీ సెక్రిటర్లు షెడ్యూల్ ప్రకారం ప్రతేక్య కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు జూ.ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని,గృహిణి నుంచి పాఠశాలలు, కళ్లాశాలల స్థాయి విద్యార్థులు , హాస్టల్ విద్యార్థులు విద్యావేతలు , వ్యవసాయదారులు ఇలా ఎవ్వరైన ఇందులో పాల్గొనవచ్చుని అయన తెలిపారు. దరఖాస్తు చేసుకొనే విధానం :--

పేరు , వయస్సు , ఫోటో , వృత్తి , చిరునామా , మండలం , జిల్లా,ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ వివరిస్తూ 100 పదాలలో రాసి పంపండి,ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు. ఆవిష్కరణ వీడియో 2 నిమిషాలు,పైన చెప్పిన వివరాలు అన్నియు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెంబర్ 9100678543 కు ఆగష్టు 3వ తేదీ 2024. లోపు పంపించాలని పేరుకొన్నారు,ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జి ఏం ఇండస్ట్రీస్ ప్రశాంత్ కుమార్ , డి డి సాంఘీక సంక్షేమాధికారి అఖేలేష్ రెడ్డి ,బి సి సంక్షేమాధికారి జగదీష్ జిల్లా అధికారులు , జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి ఈడియం ఉదయ్ , ఇంటింటా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ సాయి శ్రీజ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## బొల్లారం మునిసిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మునిసిపల్ పరిధిలోని18 వ వార్డు లో వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు.మున్సిపల్ పరిధిలోని పలు కాలనీ లలో ప్రజలకు, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు వైద్య శిభీరాలు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇళ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక




కౌన్సిలర్ ప్రభు నాయక్, శైలజ పుండరీకం,డాక్టర్ భవాని ,భారీ, సునీత,మున్సిపల్ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు,స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు..

బెజ్జంకి,సూర్యన్యూస్: మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పిన్నింటి రాజేందర్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ పరామర్శలో బీజేపీ రాష్ట్ర నాయకులుసొల్లు అజయ్ వర్మ,బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బోయినపల్లి వరుణ్ రావు,నాయకులు బుర్ర మల్లేశం తదితరులు ఉన్నారు.



# పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిది

అందోల్ మేజర్ న్యూస్ : పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు చిట్టిబాబు, రేఖా ప్రవీణ్, రంగ సురేష్ లు అన్నారు. శుక్రవారం స్థానిక జోగిపేట తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి ఆడపిల్ల భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# పీర్ల మజీద్ కు మైక్ సెట్ ఇచ్చిన మాజీ ఎంపిటిసి

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: మొహరం పండగ సందర్భంగా గత సంవత్సరం ఇచ్చిన మాటకు కట్టుబడి మాజీ ఎంపిటిసి మన్నే నరేందర్ శుక్రవారం మండల కేంద్రమైన రేగోడు లోని దూదేకుల పీర్ల మజీద్ నిర్వాహకులు హనీఫ్ మియా, యాదుల్, అక్బర్ లకు మైక్ సెట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, ఖాజీ హమీదొద్దీన్, ఫాజిల్, జాంగిర్, అయూబ్, షఫీ, చాంద్ పాషా, గరీబ్ తదితరులు పాల్గొన్నారు.



# శాఖల వారీగా వన మహోత్సవం

# లక్ష్యాలను శత శాతం పూర్తి చేయాలి

- గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలి.
- వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి.

–జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను శతశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పటాన్ చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో శుక్రవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలను గ్రామపంచాయతీ కార్యాలయం ను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడారు. గృహ జ్యోతి కార్యక్రమంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించిన లబ్ధిదారులకు ఉచిత విద్యుత్తు వస్తుందా లేదా అని కలెక్టర్ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత విద్యుత్తు రాకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వనమోత్సవంలో భాగంగా శాఖల వారిగా కేటాయించిన లక్ష్యాలను పుర్తి చేయుటకు పక్క యాక్షన్ ప్లాన్స్ రూపొందించి, మొక్కలు నాటి ప్రదేశాలను గుర్తించాలని, నాటిన మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రామేశ్వరం బండ పాఠశాలలో మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటేందుకు మొక్కలు పంపిణీ చేయాలని, వనమహోత్సవం కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటి పూర్తిస్థాయి లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం సీజన్లో గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామాలలో ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని టైర్లు, పూలకుండీలు, ఫ్రిడ్జ్ ,కూలర్లు, కొబ్బరి బోండాలలో నీరు నిల్వ ఉండకుండా, వ్యాధుల ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీరు ఎక్కువ కాలం నిలువ ఉంటే డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలకు వివరించాలన్నారు. పాఠశాలలో వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు. పైప్ లైన్ లీకేజీ లో మారుమతులు చేయాలని మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయాలని, ప్రతివారం దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా ఎంపీడీవోలు శ్రద్ధ వహించాలన్నారు. పంచాయతీరాజ్ , వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు . మండలాల ప్రత్యేక అధికారులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ప్రత్యేక అధికారులకు సూచించారు . బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవుజ తాసిల్దార్ రంగారావు , తహసీల్దార్ రంగారావు ఎంపీడీవో యాదగిరి, ఎంపీ ఓ ఆదిశంకర్, పంచాయతీ సెక్రటరీ భవాని ప్రజాప్రతినిధులు ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పుల్కల్ నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ పాటిల్

మేజర్ న్యూస్ పుల్కల్; ఉమ్మడి మండల నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ పాటిల్ శుక్రవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు పెట్రోలింగ్ జరపటం జరుగుతుంది కావున పుల్కల్ ఉమ్మడి మండల ప్రజలు పుల్కల్ పోలీసులకు సహకరించాలన్నారు అంతేకాకుండా చిన్న విషయాలను పెద్దగా చేసుకొని కోట్ల చుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు మండలంలో ఏ గ్రామంలో అయినా చిన్న చిన్న సమస్యలు జరిగితే అట్టి గ్రామంలోని అట్టి గ్రామ పెద్దల సమక్షంలో తమ సమస్యలను పరిష్కరించుకునే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు కావున పుల్కల్ ఉమ్మడి మండలంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చేసుకుంటే తమకు వెంటనే సమాచారం అందించాలని ఆయన అన్నారు అంతేకాకుండా మందుబాబులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు కావున మండల ప్రజలు పోలీసుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం శిశు సంక్షేమ సంఖ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం




రామచంద్రపురం మేజర్ న్యూస్ : జిల్లా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బాలింతలకు ,గర్భిణీలకు పిల్లలకు ముత్తంగి మరియు వెలిమల అంగన్వాడి సెంటర్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పోషకాహారం కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని ఒత్తిడికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా సుపద ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ లో నిర్మాణ కార్మికులకు చట్టాలపై మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రమా , ఏఎస్ఐ రమేష్ ,రేణుక ,విశాల మరియు ఆశలు,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# తపస్ అధ్యక్షునిపై కేసు నమోదు

## మహిళా హెచ్ ఎంపై దాడికి యత్నించిన తపస్ అధ్యక్షులు

పాపన్న పేట మేజర్ న్యూస్: క్యాజువల్ లీవ్ ల కోసం కక్కుర్తి పడ్డ టీపీయుఎస్ జిల్లా అధ్యక్షులు ఓ మహిళా హెచ్ ఎంపై దాడి కి యత్నించగా కేసు నమోదు చేసినట్లు పాపన్న పేట ఏ ఎస్సై సంగన్న తెలిపారు. వివరాల్లోకి వెళ్తే. మండల పరిధి లోని ఎంకెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్ గా పని చేస్తున్న జిడ్డ ఎల్లం ఇటీ వల తూప్రాన్ మండలానికి బదిలీ అయ్యారు. ఎల్ పీ సీ తీసుకోవడానికి కొ డుపాక కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయురాలు కె. ఆరోగ్యం వద్దకు వచ్చి క్యాజువల్ లీవు లు తక్కువగా విని యోగించు కున్నట్లు నమోదు చేయాలని కోరాడు. కానీ అన్ని రకాల సెలవులను ఆన్ లైన్ చేస్తున్నందున అలా తక్కువ నమోదు చేయడం కుదరదని ఆమె తెలిపారు. దీంతో ఎల్లం ఆగ్రహం వ్యక్తం చేస్తూ నేను ఓ యూనియన్ జిల్లా అధ్యక్షున్ని , అనుకుంటే అంతు చూస్తా నంటూ కుర్చీ పైకి లేపినట్లు హెచ్ ఎం ఫిర్యాధు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ ఐ వివరించారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**– ఒక చిన్న దోమ ఒక పెద్ద పెను ప్రమాదం – జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ చిట్టి బాబు**



అందోల్ మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒక చిన్న దోమ ఒక పెద్ద పెను ప్రమాదాన్ని సృష్టిస్తుందని అందోల్, జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. శుక్రవారం అందోల్, జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17 వార్డులో ఇంటింటికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దోమల పట్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వండి ఆరోగ్యంగా ఉండండి అని అన్నారు. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా ప్రబలే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల నివారణకై డెమో ఫాస్ మందును మురికి కాలువలో పిచికారి త్వరలో చేపిస్తా అని అన్నారు.

# 3వ ప్రతిష్టాత్మక ప్రాపర్టీ షోలను నిర్వహించనున్న క్రెడాయ్




హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యున్నత సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) త్వరలో నిర్వహించబోయే క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో విశేషాలను,సంస్థ ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్ లోని ఐటీసీ కాకతీయలో హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అభివృాఎద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్తో హైదరాబాద్ను అవకాశాల పరంగా అంతర్జాతీయ నగరంగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. భవిష్యత్ మౌలిక సదుపాయాలు,అనుకూలమైన వ్యాపార వాతావరణం,పెట్టుబడులను ఆకర్షించడంపై దృా ఎష్టి సారించిన స్థిరమైన పాలన, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రతిభావంతులైన శ్రామికశక్తిని కలిగి ఉన్న ఒక నిజమైన ప్రపంచ నగరంగా హైదరాబాద్ నిలుస్తుందని క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్, పెట్టుబడి దారులు ప్రతిభను ఆకర్షించే అంశాలే ఈ నగరం యొక్క ఈ విశేషమైన లక్షణాలు.నైట్ ఫ్రాంక్ ఇండియా-సిఐఐ నివేదిక (2024)ద్వారా ప్రపంచం లో 4వ అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న నగరంగా గుర్తింపు పొందేందుకు తోడ్పడ్డాయన్నారు. ప్రపంచ బ్యాంక్ గ్రూప్ డూయింగ్ బిజినెస్ రిపోర్ట్ (2020) ప్రకారం ఆర్థిక అవకాశాల కోసం ఒక ప్రధాన గమ్యస్థానంగా గుర్తింపు పొందింది. గ్లోబల్ స్టార్టప్ ఎకోసిస్టమ్ రిపోర్ట్ (2022) ప్రకారం టాప్ 10 గ్లోబల్ ఎకోసిస్టమ్లలో హైదరాబాద్ కూడా ఉంది. మెర్సర్స్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ సర్వే (2023) ప్రకారం, భారతదేశంలో నివసించడానికి బెస్ట్ సిటీగా హైదరాబాద్ యొక్క ఆకర్షణ మరింతగా ఈ ప్రశంసలు హైలైట్ చేస్తున్నాయి, అద్భుతమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను ఇది వెల్లడించింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్ట్ (2023) ప్రకారం అత్యంత నివాస యోగ్యమైన నగరంగా భారతదేశంలో అత్యంత సురక్షితమైన నగరాలలో ఒకటిగా స్థిరంగా ర్యాంక్ పొందుతుంది, అన్ని రకాల అవకాశాలకు కేంద్ర బిందువు, అనువైన ప్రదేశంగా మారిందని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఎన్నికల వంటి పెద్ద అంతరాయం కలిగించే సంఘటనలను తట్టుకునేలా ఉన్న హైదరాబాద్లో బలమైనది రియల్ ఎస్టేట్ మార్కెట్ అని ఆయన నొక్కిచెప్పారు. డిసెంబరు 2023,జూన్ 2024 మధ్య మెట్రో పాలిటన్ పరిధి లో ఆస్తి రిజిస్ట్రేషన్లలో 12.5% పెరుగుదల ఉన్నట్లు ఇటీవలి డేటా సూచిస్తుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ)పరిమితుల్లో 2.18 లక్షల రిజిస్ట్రేషన్ లు జరిగాయి,గత ఏడాది ఇదేసమయ వ్యవధిలో 1.94 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. సిబిఆర్ఈ నివేదిక (2024) ప్రకారం భారతదేశం లో విలాసవంతమైన గృాఎహాల కోసం మొదటి మూడు మార్కెట్లలో హైదరాబాద్ కూడా ఒకటి గా నిలిచింది. అదనంగా,ఓపెన్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు స్వల్పంగా 7% పెరిగాయి. పెట్టుబడి దారులు, గృాఎహ కొనుగోలుదారులు హైదరాబాద్లోఅభివృాఎద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్ను అన్వేషించాల్సిందిగా ప్రోత్సహించబడుతున్నారు. పట్టణాభివృాఎద్ధిని రూపొందించడంలో 25 ఏళ్లకు పైగా గొప్ప అనుభవంతో, క్రెడాయ్ విశ్వసనీయత ను హైదరాబాద్ అంతటా విభిన్న శ్రేణి నివాస వాణిజ్య ప్రాపర్టీలనుప్రదర్శిస్తూ ఒకే చోట బిల్డర్లు డెవలపర్ల అతిపెద్ద సమావేశంగా ఈ ప్రదర్శన నిర్వహించబడనుంది. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024 యొక్క ప్రీమియర్ రియల్ ఎస్టేట్, ప్రాపర్టీ ఈవెంట్గా నిలుస్తుంది. సంభావ్య గృాఎహ కొనుగోలుదారులకు వారి నిర్దిష్ట అవసరాలు,లొకేషన్ ప్రాధాన్యతలు బడ్జెట్కు అనుగుణంగా వారి కలల గృాఎహాలను కనుగొనే అవకాశాన్ని అందిస్తుంది. ప్రముఖ డెవలపర్లు బిల్డర్లతో ప్రత్యక్ష చర్చల కోసం ఒక ప్రత్యేక వేదికగా ఈ సమావేశం ఉపయోగపడుతుంది .హాజరైన వారికి అత్యుత్తమ గృాఎహాలు ప్రత్యేకమైన డీల్లను ఒకే చోట అన్వేషించే అవకాశాన్ని అందిస్తుంది. ఈ ప్రాపర్టీ షో ప్రత్యేకంగా క్రెడాయ్ సభ్య డెవలపర్ల నుండి రెరా నమోదిత ప్రాజెక్ట్ లను ప్రదర్శిస్తుందని,కొనుగోలుదారులకు పారదర్శకత విశ్వస నీయతను నిర్ధారిస్తుంది. సందర్శకులు నగర డైనమిక్ ల్యాండ్స్కేప్లో అపార్ట్మెంట్ కాంప్లెక్స్ లు,విల్లాలు,ప్లాట్లు వాణిజ్య స్థలాల యొక్క విస్తృాఎత శ్రేణిని అన్వేషించవచ్చు అన్నారు. స్థిరమైన రియల్ ఎస్టేట్ అభివృాఎద్ధిలో హైదరా బాద్ను అగ్రగామిగా చూపుతుందని, క్రమ బద్ధమైన స్థిరమైన వృాఎద్ధిని కలిగి ఉన్న హైదరాబాద్ యొక్క అసమానమైన జీవన నాణ్యతను క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్. జైదీప్ రెడ్డి చెప్పారు. ఈ అనుకూల తరుణంలో హైదరాబాద్ అంతటా రియల్ ఎస్టేట్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టాలని సంభావ్య పెట్టుబడి దారులను ప్రోత్సహి స్తున్నాము .ప్రస్తుత స్థిరత్వం వృాఎద్ధి అనిశ్చిత ప్రపంచ వాతావరణంలో సంభావ్య సంక్షోభాలు ఉత్పన్నమయ్యే ముందు పెట్టుబడుల ను సురక్షితంగా ఉంచడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ బి జగన్నాథరావు పాల్గొన్నారు.

★ఆగస్ట్ 2-4 వరకు , హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్,
★ఆగస్టు 9-11 వరకు శ్రీ కన్వెన్షన్స్ కొంపల్లి,
★ఆగస్టు 23-25 వరకు ల్యాండ్ నాగోల్ మెట్రో స్టేషన్లో ఇవి జరుగనున్నాట్లు వెల్లడించారు. గృాఎహ కొనుగోలుదారులు రియల్ ఎస్టేట్ ఔత్సాహికులు క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ప్రదర్శించబడే అసాధారణమైన ఆస్తులను అన్వేషించడానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. రియల్ ఎస్టేట్ పరిశ్రమలో మార్గదర్శక శక్తిగా క్రెడాయ్ హైదరాబాద్ ను నిర్వచించే నాణ్యత ఆవిష్కరణలను ప్రత్యక్షంగా చూడవచ్చు అని తెలిపారు.

## కవి,సినీదర్శకుడు డాక్టర్ టీవీ భాస్కరాచార్య ఇకలేరు...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : డాక్టర్ టీవీ భాస్క రాచార్య (వనస్థలిపురం, 80యేళ్ళు వయస్సు). కవి రచయిత, విమర్శకుడు. పరిశోధకుడు, నటుడు, సినీ దర్శకుడు.. బహుముఖ ప్రజ్ఞా శాలి. 11న గురువారం డా. టీవీ భాస్కరాచార్య పరమ పదించారు .పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం నుండి కీర్తిపురస్కారాన్ని కూడా అందుకున్నారు. విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం మాసపత్రిక ప్రణవ వేది-కి ఆయన సంపాదకమండలి సభ్యునిగా ఉన్నారు. విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సభాపతి ఆచార్య టి.గౌరీశంకర ప్రధాన సంచాలకులు కొన్యాల శివానందం, రవ్వలకొండ అధ్యక్షప్రధానకార్యదర్శులు టి.ప్రభాకరాచారి, ప్రధానకార్యదర్శి మంగళాపురపు వెంకటరమణ, కామన్డయాస్ అధ్యక్షప్రధానకార్యద ర్శులు తంగెళ్ళపల్లి కనకాచారి, రమాదేవి ప్రముఖ రచయిత్రి జ్వలిత, ,విశ్వకర్మనేతలు చామర్తి వాణీశ్వరశాస్త్రి,వాచస్పతి, ;సనాతన సాహిత్యపీఠం అధ్యక్షులు బాణాల మల్లికార్జునరావు, పుష్పగిరి విశ్వకర్మ నాలెడ్జ్సెంటర్, ఎరుక సాహితీసంస్థ దాసోజు క్రిష్ణమాచారి ,లలిత, ఆధునిక రంగస్థల మార్గదర్శకుడు దెంచనాల శ్రీనివాస్, విశ్వకర్మ నేత కుందారం గణేషాచారి,కపిలవాయి అశోక్బాబు తదతరులు టీవీభాస్కరాచార్య మృతికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. భాస్కరాచార్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. భాస్కరచార్య బహుముఖ ప్రజ్ఞతో కళారంగం,సాహితీరంగంలో తనదైన ముద్రవేసాడని కీర్తించారు.

## ఆల్వాల్ సర్కిల్ 134, డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ విజయ శాంతి



ఆల్వాలమేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134 ఆల్వాల్ డివిజన్ లోని పజాబ్ కామ్యూనిటీ హాల్ దగ్గర ,పరిసర ప్రాంతాల లోశుక్రవారం కాలనీ వాదులతో కలసి స్థానిక కార్పొరేటర్ చింతల విజయ శాంతి శుక్రవారం పర్యటించారు. కాలనీలో నెలకొన్న మురుగునిటీ పారుదల వ్యవస్థను పరిశీలించి, వ్యర్థ భావన ప్రాంగాణంలో భవాని నిర్మాణ సామాగ్రీ కుప్పలను ,చెత్త చెదారాన్ని తొలగించాలని జిహెచ్ఎంసి ఆమె కార్మికులకు తెలియపరిచారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అవగాహన ,సూచనలు ఇచ్చారు. కాలనీలలో ప్రతి సమస్యను పరిష్కరించి ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. మున్సిపల్ అధికారులు రంజిత్ రెడ్డి, ఇస్తారి , సి వరేజ్, జలమండలి అధికారి శేఖర్ ,ఏ ఎస్ ఎఫ్ లు భాస్కర్, వెంకటేష్, బి.ఆర్.ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్ ,ప్రవీణ్ , రహమత్ ఖాన్, ఆరిఫ్ ఖాన్, పోచయ్య, భాటియా తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కింద పట్టుబడ్డ 55 మంది డ్రంక్ డ్రైవర్లకు జైలు శిక్ష విధించిన కోర్టు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమీషనర్ విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో నగర ట్రాఫిక్ పోలీసులు డ్రంకర్లమీద కొరఢా ఝుళిపిస్తున్నారు. రాత్రిపూట రోడ్లమీద తప్పతాగి డ్రైవింగ్ చేస్తున్న వాహనాలపై ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ను నిర్వహించి,డ్రంకర్ల భరతం పడుతున్నారు. జూలై,1వ తేదినుంచి 10వ తేదివరకు ఏకంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రైవ్లో 1,614 ద్విచక్రవాహనాలు తాగి వాహనాలను నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుపడ్డారు. ఇందులో 992 మందిమీద అంతకుముందే వీరిమీద ఛార్జీషీట్ను నమోదు అయిన,పలు కోర్టులో వీరిమీద కేసులు నమోదు అయి ఉన్నాయి. ఈనెలలో కేవలం 10 రోజుల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్లో ఏకంగా 55 డ్రంక్ డ్రైవర్లమీద కోర్టు ఒక రోజునుంచి 15 రోజుల వ్యవధిలో శిక్ష విధించింది. ఇందులో 8గురికి సంబంధించి ఆరు నెలలు,నాలుగు నెలలు,రెండు నెలల వ్యవధిలో డ్రైవింగ్ లైసెన్స్ను రద్దుచేసి, వీరందరిమీద రూ.21,36,000ల జరిమానాను విధించడం జరిగిందని నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి. విశ్వ ప్రసాద్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కింద వాహనాదారులు పట్టుబడితే,రూ.10వేల జరిమానా,ఆరు నెలలపాటు జైలు శిక్ష పడుతుందని ఆయన హెచ్చరించారు. వాహనాలు మర్చిపోయికూడ తప్పతాగి,డ్రైవింగ్ చేయకుండా ఉండాలని,లేనిచో,మోటార్ వాహనం యాక్టు సెక్షన్ 185 కింద అందుకు తగిన శిక్షకు పాత్రులుఅవుతారని ఆయన హెచ్చరించారు.

## అంతర్ రాష్ట్ర డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న నిందితుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః డ్రగ్స్ను సరఫరా చేస్తున్న ఓ అంతర్ రాష్ట్ర నిందితుడిని నగర టాస్క్ఫోర్స్,సౌత్ వెస్ట్ జోన్ టీమ్ పోలీసులు, మారెడి పల్లి పోలీసులుకల్సి సంయుక్తంగా ఓ ఘరానా నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు రూ.4,22,500 విలువగల 825 గ్రామ్ల హాష్ ఆయిల్,వీడ్ ఆయిల్,సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... నిజామాబాద్ నేవిపేట్కు చెందిన దూసరి నవీన్ గౌడ్ (32),గతంలో అల్ప్రాజోమ్ను సరఫరా చేస్తూ అబ్కారీ పోలీసుల చేతికిచిక్కి అరెస్టుఅయి జైలు పాలుఅయ్యాడన్నారు. జైలునుంచి వచ్చిన తర్వాతకూడ ఇతని ప్రవర్తలో ఏమాత్రం మార్పు రాకపోవడంతో,విశాఖపట్నంలోని అరుకులో నివసిస్తున్న వంతల యేసయ్య అనే వ్యక్తితో స్నేహం పెంచుకుని,అతనివద్దనుంచి డ్రై గాంజా,హ్యాష్ ఆయిల్ను తక్కువ ధరకు కొనుగోలుచేసి,నగరంలో కాలేజీ,యూనివర్సిటీ విద్యార్థులకు,అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంలో, మారెడ్పల్లి పోలీసుల సహకారంతో నిందితుడిని పట్టుకున్న అతనివద్ద నుంచి సుమారు 4,22,500 విలువైన వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. బాలస్వామి, బి ఆజీత్ సింగ్, ఎస్.ఐ. ఎన్. వెంకటేష్, ఎం.లక్ష్మినారాయణ,మారెడ్పల్లి పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా..'కురుగంటి కళాక్షేత్రం' 27వ వార్షికోత్సవం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః కురుగంటి కళాక్షేత్రం(డైరెక్టర్ , గురువు కురుగంటి రాధిక) ఆధ్వర్యంలో సంస్థ 27 వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ హాజరయ్యారు. కళాక్షేత్రం బాలలు 50మంది తమ నాట్యప్రదర్శనతో అబ్బురపరిచారు. డాక్టర్ కుందనిక, రిషిత,శ్రేయ,శ్రేయ,ప్రియాంక ,అభినయ తదితరులు ఈ సందర్భంగా ప్రదర్శించిన నృత్యరూపకంలో తమ ప్రతిభను చాటారు. కంచెర్లనరేశ్, లంక లక్ష్మీనారాయణ, ఇందిరా హేమ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. డా.అశోక్సూర్య, డా.సుమ, ఆర్వీరమణ, గోవిందాచార్యలకు 'రత్న' పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

## డిజిపి.డా.జితేందర్‌ను మర్యాద పూర్వకంగాకల్సి అభినందనలు తెలియజేసిన నగర పోలీస్ కమీషనర్ కె. శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి.గా డా. జితేందర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి డి.జి.పి. కార్యాలయానికివెళ్ళి మర్యాద పూర్వకంగా డి.జి.పి.గారినికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ప్రజా అవసారాల అనుగుణంగా చంపాపేట్ అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి తెలిపారు.

చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘట్ ఓల్డ్ విలేజ్, శుభోదయం కాలనీ నందు మున్సిపల్ ఇంజనీరింగ్ కాలనీలలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించి డివిజన్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘట్ భగత్ సింగ్ యువజన సంఘం నుండి శ్రీ సరస్వతి హై స్కూల్ మీదుగా కర్మాంఘాట్ వైయస్సార్ స్టాచు స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి అని కోరారు. చంపాపేట్ ప్రధాన రహదారి జామా మసీదు నుండి మోడల్ మార్కెట్ మీదుగా చంపాపేట్ చౌరస్తా వారికి స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి అని కోరారు.మైత్రి పురం కాలనీ, క్రాంతి నాగర్ కాలనీ, చంపాపేట్ రాజీ రెడ్డి నాగర్ కాలనీ, ఎస్బిఐ కాలనీ వాసులు వర్షం పడ్డప్పుడల్లా నీరు నిలిచి రవాణా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇందు కోసం స్ట్రామ్ వాటర్ డ్రైన్ లైన్ నిర్మాణ పనులు చేపడితే వర్షపు నీటి నుండి పూర్తి విముక్తి లభిస్తుంది అని అధికారులకు సూచించారు.స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి అని కోరారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు ఆగకుండా క్యాచ్ పిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు ఎస్.ఈ అశోక్ రెడ్డి, ఈ.ఈ కార్తీక్, డి.ఈ రఫీ, ఏ.ఈ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ్ గౌడ్, వేణు గౌడ్, బసంత్, బస్తీ వాసులు కోయిలకొండ సునీల్, హనుమంత్ రెడ్డి, శ్రీశైలం, నరేష్, సుధీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఊబకాయంతో జాగ్రత్తగా ఉండాలి

**- మెనోపాజ్ దశలో బరువు పెరుగుదల**

**- డాక్టర్ హారిక బోనం, అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :ఊబకాయంతో జాగ్రత్తగా ఉండాలని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) కన్సల్టెంట్ ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్, ల్యాప్ సర్జన్ డాక్టర్ హారిక బోనం తెలిపారు. మెనోపాజ్ దశలో బరువు పెరుగుదల సహజ మన్నారు. ఊబకాయం ఇప్పుడు ప్రపంచ మహమ్మారి అన్నారు. లాన్సెట్ ప్రకారం.. గత ఐదు దశాబ్దాలలో ఊబకాయం ప్రాబల్యం మూడు రెట్లు పెరిగిందన్నారు. మధ్య, తక్కువ ఆదాయ దేశాలతో సహా అన్ని దేశాలలో ఈ సంఖ్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఎస్టీపీ ఎస్ సీఎస్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 13-15 శాతం మంది పెద్దలు ఊబకాయంతో ఉన్నారన్నారు. వీరిలో 40 శాతం మంది మహిళలు ఉన్నారని తెలిపారు. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) అనేది కిలోగ్రాముల (లేదా పౌండ్ల)లో ఒక వ్యక్తి బరువును మీటర్లలో (లేదా అడుగులు) ఎత్తు చతురస్రంతో భాగించబడుతుందన్నారు. సీడీసీ బీఎంఐ ప్రకారం 18.5 నుంచి 23 మధ్య ఆరోగ్యకరమని, 23 నుంచి 30 మధ్య అధిక బరువు అని, 30 ఊబకాయం అని తెలిపారు. శరీరం, మనసు, బుద్ధి, బాడీ మాస్ ఇండెక్స్ పర్ఫెక్ట్ అయితే, మీరు కనిపించని వాటిని జయించడానికి సిద్ధంగా ఉన్నట్టు అన్నారు.

మెనోపాజ్, పెరిమెనోపాజ్ అంటే ఏమిటో ముందు తెలియాలన్నారు. ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం పీరియడ్స్ లేకపోవడాన్ని మెనోపాజ్ అంటారన్నారు. ఇది సాధారణంగా 45 నుంచి 55 ఏళ్ల మధ్య జరుగుతుందని తెలిపారు. అండాశయాలు పని చేయడం ఆగిపోవడం వల్ల ఇది సహజంగా జరగవచ్చన్నారు. అండాశయాలు, గర్భాశయం, కీమోథెరపీని తొలగించడానికి ఒక శస్త్రచికిత్స జరుగుతుందన్నారు. మెనోపాజ్ లక్షణాలు ప్రారంభమైనా.. పీరియడ్స్ ఆగకపోవడాన్ని పెరిమెనోపాజ్ అంటారన్నారు. ఈ లక్షణాలు నెలలు లేదా సంవత్సరాల పాటు ఉండవచ్చని తెలిపారు.మెనోపాజ్ లక్షణాలు ప్రధానంగా ఈస్ట్రోజెన్ హార్మోన్ లోపం కారణంగా ఉంటాయన్నారు. అవి ఆందోళన, మూడ్ స్వింగ్స్, హాట్ ఫ్లషెలు, యోని పొడి బారటం, మూత్ర లక్షణాలు అన్నారు. ఈ లక్షణాలు జీవన నాణ్యత, శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. మెనోపాజ్ అనేది బరువు పెరుగుట వైపు మొగ్గు చూపే కీలకమైన కాలమన్నారు. బహుశా కొవ్వు నిల్వ పంపిణీలో కీలక పాత్ర పోషిస్తున్న ఈస్ట్రోజెన్ హార్మోన్ తగ్గడం వల్ల కావచ్చన్నారు. ఈస్ట్రోజెన్ లోపం అనేది అన్ని రుతుక్రమాలు ఆగిన లక్షణాలకు కారణమన్నారు. ప్రతికూల హృదయనాళ మార్పులు, మానసిక రుగ్మతలు, బోలు ఎముకల వ్యాధి (ఎముక బలహీనపడటం) వంటి ఇతర వ్యవస్థలపై దీర్ఘకాలిక ప్రభావాలను కలిగిస్తుందని తెలిపారు. ఊబకాయం కారణంగా ఇవన్నీ అధ్వాన్నంగా మారవచ్చన్నారు. దీనికి సాక్ష్యంగా రుతుక్రమం ఆగిన లక్షణాలు, బీఎంఐ, పట్టణాలలో జీవనశైలి, పెరిగిన ఒత్తిడి కారణం అన్నారు.

రుతుక్రమం ఆగిన లక్షణాలకు చికిత్స చేసే ఓరల్ హార్మోన్ల రీప్లేస్‌మెంట్ థెరపీకి అధిక, అంతకంటే ఎక్కువ ఊబకాయం వ్యతిరేక సూచనలలో ఒకటన్నారు. తద్వారా జీవనశైలి మార్పులు, హార్మోన్ల రహిత నివారణలకు చికిత్స ఎంపికలను పరిమితం చేస్తుందన్నారు. బరువు తగ్గడం వల్ల కచ్చితంగా మూత్ర సమస్యలు, బోలు ఎముకల వ్యాధి తదితర లక్షణాల తీవ్రతను తగ్గిస్తుందని తెలిపారు. కొన్ని ముఖ్యమైన జీవనశైలి మార్పులు ఉన్నాయన్నారు. ఇవి పెరిమెనోపౌసల్ కాలంలో మహిళలకు లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. పుష్కలంగా విశ్రాంతి తీసుకోవాలని, క్రమం తప్పకుండా నిద్రపోవాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. పాలు లేదా పెరుగు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు, సప్లిమెంట్లు తీసుకోవాలన్నారు. విటమిన్ డీ సప్లిమెంట్స్ తీసుకోవాలన్నారు. యోగా, ధ్యానం పాటించాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల లక్షణాలు తగ్గుతాయన్నారు. జీవన నాణ్యత మెరుగు పడుతుందన్నారు.మూడ్ స్వింగ్స్, తక్కువ మూడ్, యాంగ్జయిటీ ఉన్న మహిళలు కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ అనే ఒక రకమైన టాకింగ్ థెరపీ నుంచి ప్రయోజనం పొందుతారన్నారు. ఉండే స్థలాన్ని చల్లగా ఉంచాలన్నారు. తేలికపాటి బట్టలు ధరించడం, కూల్ షవర్, చల్లని ద్రవాలు తీసుకోవాలన్నారు. ఒత్తిడిని తగ్గించాలన్నారు. వేడి పానీయాలు, కెఫిన్, పొగ, ఆల్కహాల్, స్పైసీ ఫుడ్‌లను నివారించాలన్నారు. బాధాకరమైన సంభోగానికి దారితీసే యోని పొడిబారడం, మూత్ర నాళం, యోని ఇన్ఫెక్షన్‌లను యోని లూబ్రికెంట్లు, మాయిశ్చరైజర్‌ల వాడకంతో పరిష్కరించవచ్చని తెలిపారు. ఈ జీవనశైలి మార్పులలో ఏదీ సహాయం చేయకపోతే.. తదుపరి ఎంపికలు నాన్-హార్మోనల్ రెమెడీస్ లేదా హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీగా ఉంటాయన్నారు. వీటిని గైనకాలజిస్ట్‌తో సంప్రదించి ప్రయోజనాలు, రిస్క్‌లను పరిశీలించి ప్రారంభించాలని తెలిపారు. 'ఈస్ట్రోజెన్ ముఖ్యమైనది. మీకు ఎంత ఎక్కువ తెలిస్తే, అంత భయం తక్కువ' అన్నారు.

# పారిశ్రామిక, వాణిజ్య రంగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ని భద్రపరచాలి

**- సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనలను నిరోధించడానికి కీలక చర్యలు - సిలికాన్ ల్యాబ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మనీష్ కొఠారి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : పారిశ్రామిక, వాణిజ్య రంగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ని భద్రపరచాల్సిన అవసరం ఉందని సిలికాన్ ల్యాబ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బీవై మనీష్ కొఠారి తెలిపారు. భారతదేశ సాంకేతిక రంగం ఒక ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్‌లో ఉందన్నారు. 5జీ అమలు ఎడ్జ్ కంప్యూటింగ్ ద్వారా నడిచే కొత్త వినియోగ కేసులను వేగవంతం చేస్తుందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) మన రోజువారీ జీవితంలో వ్యక్తిగత, పని జీవితాలలో అంతర్భాగంగా మారిందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రారంభించిన సొల్యూషన్‌ల మార్కెట్ 2021-2028 మధ్య 22.8 శాతం అంచనా వేసిన సీఏజీఆర్ తో 2028 నాటికి 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా అన్నారు. మరిన్ని సంస్థలు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సొల్యూషన్‌లను అవలంబిస్తున్నందున.. కనెక్ట్ చేయబడిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పరికరాల సంఖ్య (నోడ్‌లు) పెరుగుతుందన్నారు. హాని కలిగించే నోడ్ ఒకసారి రాజీపడినట్లయితే, అది ఇతర నోడ్‌లకు లింక్ కావచ్చన్నారు. ఇది చిన్న డేటా ఉల్లంఘనల నుంచి వినాశకరమైన ప్రభావాలకు దారి తీయవచ్చన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నష్టం కూడా సంభవించవచ్చన్నారు. ఫలితంగా నెట్‌వర్క్ అంతరాయాలు, విలువైన సేవలను కోల్పోతాయన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పరికరాలు అనేక రకాల హార్డ్‌వేర్, ఆపరేటింగ్ సిస్టమ్‌ల కారణంగా వాటి భద్రతా సమస్యలకు ఒకే పరిమాణానికి సరిపోయే అన్ని పరిష్కారాలను కలిగి లేవన్నారు.



# సెల్ఫ్ డిఫెన్స్‌లో రికార్డులు సాధిస్తున్న లక్ష్మీసామ్రాజ్యం...





వ ముషీరాబాద్ /ర వీంద్ర భార తి, మేజర్‌న్యూస్ ఃఎన్.లక్ష్మీసామ్రాజ్యం ఎంఎ చేసారు. బ్లాక్‌బెల్ట్ సిక్స్ డాన్,కరాటే బ్లాక్ బెల్ట్ సిక్స్‌డాన్ సాధించారు. ఇంటర్నేషినల్ గోల్డ్‌మెడల్స్ 3సార్లు మార్షియల్ ఆర్ట్స్‌లో సాధించారు.రుద్రమదేవి సెల్ఫ్ డి ఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు. మలేషియా ,శ్రీలంక స్పెషల్ ట్రైనింగ్ పొందారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చేతులమీదుగా 2016 లో షీటీమ్స్‌కు శిక్షణకు గాను అవార్డును పొందారు. 2012లో ఉమెన్స్‌డే సందర్భంగా నాటి ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు చేతులమీదుగా అవార్డును పొందారు. 2009లో నాటి ఏపీ సీఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి నుండి ఉమెన్స్‌డే అవార్డును అందుకున్నారు. గవర్నర్లు, హైకోర్టు జడ్జి,ఐపీఎస డీఐజీల నుండి అవార్డులను అందుకున్నారు లక్ష్మీసా మ్రాజ్యం.నెహ్రూయువక కేంద్రం నుండి 2003, 2008లో పురస్కారాలను అందుకున్నారు. వరల్డ్ గిన్నీస్ రికార్డు2017లో సాధించారు. తెలంగాణ రాష్ట్రం షీటీమ్స్ కు లక్ష్మీసామ్రాజ్యం సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. పోలీస్ అకాడమీలో కూడా శిక్షణఇస్తున్నారు. ఐటీ కంపెనీల్లో మహిళలకు కరాటే శిక్షణ ఇస్తున్నారు. ఆర్టీసీలో లేడీ కండక్టర్స్‌కు, పబ్లిక్ సెక్టర్ లో బ్యాంకింగ్ రంగంలో శిక్షణ ఇస్తున్నారు తెలంగాణలో పలు జిల్లాలో కూడా ఆమె ప్రభుత్వరంగసంస్థల్లో సెల్ఫ్‌డిఫెన్స్ శిక్ష ణాతరగతులు నిర్వహించడం విశేషం.

## 18 రోజుల పసికందును లక్ష రూపాయల అమ్మిన కసాయి తండ్రి




హైదరాబాద్ మేజర్ న్యూస్ : పసికందును కసాయి తండ్రి విక్రయించాడు. పేగు బంధంపై మమకారంతో నాలుగు రోజుల తరువాత తల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఘటన బండ్ల గూడ రాణా పరిధిలో జరిగింది.పోలీసులు కథనం ప్రకారం.మహ్మద్నగర్లో నివసించే మహ్మద్ ఆసిఫ్(43) డ్రైవర్. ఆస్మాబేగం(31) అతడి భార్య. 18 రోజుల క్రితం ఆస్మాబేగం ఆడ శిశువుకు జన్మనిచ్చింది. హాఫీజా అని నామకరణం చేశారు.డబ్బు కోసం కన్నబిడ్డను ఆసిఫ్ బేరానికి పెట్టాడు. అబ్దుల్లాపూర్ మెట్కు చెందిన వ్యాపారి చాంద్ సుల్తానా(55) అనే మహిళకు ఆడబిడ్డను అమ్మేందుకు రూ. లక్షకు బేరం కుదుర్చు కున్నాడు. ఈ నెల 8న బిడ్డను బయటకు తీసుకెళ్లాడు. తిరిగి వచ్చాక భర్త వద్ద హాఫీజా కనిపించకపోవడంతో ఆస్మాబేగం ఆందోళనకు గురైంది. బిడ్డ కోసం రోదించింది.బండ్ల గూడ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు భర్తను అదుపులోకి తీసుకు న్నారు.అతనిచ్చిన సమాచారంతో చాంద్ సుల్తానాను అరెస్టు చేసి పసికందును సురక్షితంగా తీసుకొచ్చి తల్లికి అప్పగిం చారు. తండ్రి, చాంద్ సుల్తానాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నూతనంగా భాద్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి ని మర్యాదపూర్వకంగా కల్సి శుభాకాంక్షలు తెలియజేసిన లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్సమ్ శ్రీధర్ గౌడ్, సుధీర్ రెడ్డి,కరుణ్ కుమార్,ప్రవీణ్ రెడ్డి,రోహిత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డిలు కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల

## తొమ్మిదవ తరగతి విద్యార్థినులు తొమ్మిది మందికి ఎలుకలు వల్ల అసౌకర్యం

ఆసుపత్రికి తరలించి తగిన వైద్యం అందించాం.
తహసీల్దార్ మరియు ఆర్ సి ఓ సందర్శించి అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగింది
పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రామాయం పేటలో తొమ్మిదవ తరగతి ' బి' సెక్షన్ వి ద్యార్థినులు తొమ్మిది మందికి ఎలుకలు వల్ల అసౌకర్యం కలిగినందున వారిని ఆసుపత్రికి తరలించి తగిన వైద్యం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిన్న పాఠశాలను తహసీల్దార్ మరియు ఆర్ సి ఓ సందర్శించి అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.పరిసర ప్రాంతాలను శుభ్రంచేసి కిటికీలకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను నరికించడం జరిగింది. అలాగే ఎలుకలు లోపలికి రాకుండా గుమ్మానికి ఉన్న రంధ్రాలను సిమెంట్తో మూసివేయడం, ఎలుకల బోనులని ప్యాడ్లను ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా విద్యార్థినిలు వేరే గదిలో నిద్రించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మరియు 9వతరగతి 'బి' సెక్షన్ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్ జరి చేయడం జరిగింది. మరియు ప్రధానోపాధ్యాయురాలు అనారోగ్యంతో ఉండడం వల్ల వారికి వైద్య సెలవులు మంజూరు చేసి ఆ ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు ఎం. పద్మ (జేయల్ తిక శాస్త్రం) కి బదలాయింపు చేయడం జరిగింది.ఇలాంటివి పునరావృతం కాకుండా మండల స్పెషల్ ఆఫీసర్ ను అన్నీరెసిడెంషియల్ ఇన్స్టిట్యూషన్ ని వాళ్ళ ఫీల్డ్ విజిట్స్ లో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేయమని ఆదేశించడం జరిగింది. కలెక్టర్ అన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



అక్బర్ పేట/ భూనీపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాల లో బదిలీ పై వెళ్ళిన ర్యాకం మల్లేశం, అందె రామచంద్రం,ఏం. బాలకృష్ణ ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో,శాలువాలతో సత్కరించారు. అనంతరం బదలీపై వెళ్ళనున్న ఉపాధ్యాయులు ర్యాకనీ మల్లేశం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజా ప్రతినిధులకు, వివిధ పార్టీల నాయకులకు, పాఠశాల తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని అన్నారు.ఉపాద్యాయులు బోధిస్తున్న అంశాలను విద్యార్థులు అనుసరిస్తూ భవిష్యత్తులో మంచి భావి భారత పౌరులుగా రాణించాలని అన్నారు .ఈ కార్యక్రమం లో ఏ ఏ పి సి చైర్ పర్సన్ ఊస లక్ష్మి,మాజీ సర్పంచ్ కాముని గోపాలస్వామి, పీ ఏ సి ఎస్ డైరెక్టర్ రమేష్ గౌడ్, ఎస్ ఎం సి మాజీ చైర్మన్ దీపంపల్లి కనకయ్య, ఎద్దు నర్సింలు,అంగన్వాడి టీచర్లు,సురేఖ,పద్మ, రేణుక,పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరాజం, యాదయ్య, నాగమణి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# ఆటోలో అక్రమంగా దాచిపెట్టిన ప్రభుత్వ రేషన్ బియ్యం 45 క్వింటాళ్ల

# ( పిడిఎస్రైస్) పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ దుబ్బాక పోలీసులు



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో మోతె శ్రీనివాస్, నూనె ప్రశాంత్, చింతల రవి, వీబుది సలీమ్, వీబుది సాయి ఐదుగురు కలసి ఆటో నెంబర్లు ఏ పి23యు-5890, ఏ పి15ఎ? -7413, ఏ పి23 ఎక్సు-4002 గల ఆటోలలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం అమ్మడానికి తీసుకొని వెళుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది దుబ్బాక పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఫ్రెషర్ డే వేడుకలు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల మోడల్ స్కూల్ లో శుక్రవారం నాడుఫ్రెషర్స్ డే వేడుకల్లో 6వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ. విద్యార్థులు తమ కలలు, ఆశయాలను నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని సూచించారు. మోడల్ స్కూల్ వెలిమెల ప్రతిష్టను అందరు నిలబెట్టుకోవాలని అన్నారు. సంస్థ యొక్క 11 సంవత్సరాల ఉనికి మరియు విద్యార్థుల విజయం సంస్థ యొక్క అధ్యాపకులు మరియు సిబ్బంది యొక్క సమిష్టి కృషి గురించి మాట్లాడుతుంది. విద్యార్థుల విజయానికి తమ బృందం కృషి చేస్తుందని విద్యార్థులందరికీ హామీ ఇచ్చారు. వేడుకల సమయంలో ౧ఎ తరగతికి చెందిన ఒక అందమైన అమ్మాయి మరియు ఒక అందమైన అబ్బాయిని గుర్తించి పట్టాభిషేకం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, 6వ తరగతి విద్యార్థులకు అందాల పోటీలు, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.



# దోమల నివారణ అంటువ్యాధులు డెంగు మలేరియా

# అవగాహన కార్యక్రమం చేపట్టిన కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : డెంగ్యూ,మలేరియా మరియు ఇతర వ్యాపక వ్యాధుల నివారణకు జిహెచ్ఎంసి చేపట్టిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ అవగాహనా సదస్సు(దోమల రాకుండా ఎలాగా చెర్యలు తీసుకోవాలో) ఈరోజు రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రాపురంలో ఉన్న జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిధిగా పాల్గొని శుభ్రత పరిశుభ్రత గురించి తెలుపడం జరిగింది.అనంతరం జిహెచ్ఎంసి ఎంతమోలోజి డిపార్ట్మెంట్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులు,సంప్లు,పూల కుండీలు,రిఫ్రిజిరేటర్లు మరియు దోమల వృద్ధికి దారితీసే ఇంటిలోని అన్ని ప్రదేశాలు వంటి నీటి నిల్వ కంటైనర్లను వారానికోసారి శుభ్రపరచడం గురించి పౌరులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈరోజు పలు వస్తువులతో ఎలాగా శుభ్రపరుచుకోవాలో మోక్ డ్రిల్ చెయ్యడం జరిగింది.అలాగే ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు శుభ్రం చేసుకోవాలి అని విద్యార్థులకు తెలుపడం జరిగింది.వారితో ఎంఈఓ రాథోడ్,డిప్యూటీ కమిషనర్ సురేష్,శానిటేషన్ సూపెర్వైసోర్ వెంకటేశ్వర్లు,ఎంతమొలజి ఏఈ శంకర్,మల్లికార్జున్,ఇజాజ్,సీఎం మల్లేష్,చిగురు శ్రీను,కిరణ్ గౌడ్,డాక్టర్ కల్పనా,భాస్కర్ రెడ్డి తదితరులు.



